प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

తేదీ: 25-04-2024

పశ్చిమ బెంగాల్ కు చెందిన "ది బిష్ణుపూర్ పట్టణ సహకార బ్యాంక్ లిమిటెడ్" పై అపరాధ రుసుమును విధించిన భారతీయ రిజర్వ్ బ్యాంక్.

"భారతీయ రిజర్వ్ బ్యాంకు - మీ ఖాతాదారుని గుర్తించు (కె వై సీ) నిర్ధేశకాలు, 2016" కు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంకు జారీ చేసిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రవర్తించిన కారణం వల్ల **పశ్చిమ బెంగాల్** కు చెందిన **ది బిష్ణుపూర్ పట్టణ సహకార బ్యాంక్ లిమిటెడ్"** మీద భారతీయ రిజర్వ్ బ్యాంకు 03-04-2024 తేదీన విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రు 1,00,000 (ఒక లక్ష రూపాయలు మాత్రమే) అపరాధ రుసుమును విధించింది. బ్యాంకుల నియంత్రణ చట్టం 1949 లోని 47A (1)(C), 46(4)(i) మరియు 56 విభాగాలలోని నిబంధనలకు అనుగుణంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొంటూ ఈ అపరాధ రుసుమును విధించింది.

ఈ బ్యాంకు యొక్క ఆర్థిక స్థితిగతులపై 31-03-2023 తేదీన భారతీయ రిజర్వ్ బ్యాంకు చట్టబద్ధమైన విచారణ జరిపింది. విచారణ నివేదిక, బాధక అంచనా నివేదిక మరియు దీనికి సంబంధించిన అన్నీ ఇతర అంశాలను కూలంకషంగా పరిశీలించి క్రింది అంశాలలో పొరపాట్లు జరిగినట్లు నిర్ధారించింది.

(i) ఖాతాల విభాగీకరణ లోని బాధకానికి సంబంధించి క్రమానుగత సమీక్షలు నిర్వహించకపోవడం.

(ii) మోసాన్ని గురించి నిర్ధేశిత కాలవ్యవధిలో భారతీయ రిజర్వ్ బ్యాంకుకు నివేదించకపోవడం.

ఈ నోటీసుకు బ్యాంకు వారు పంపిన ప్రత్యుత్తరము, దాఖలు పరచిన అదనపు సమాచారము మరియు మౌఖిక సమర్పణల ఆధారంగా సదరు బ్యాంక్ క్రమానుగత సమీక్షల ద్వారా కనీసం ఆరు నెలలకు ఒక సారి ప్రమాదకరమైన ఖాతాలను గుర్తించటానికి యేటువంటి వ్యవస్తను రూపొందించనట్లు నిర్ధారించింది.

నియమ నిబంధనలను సరిగా పాటించని కారణంగా ఈ చర్య తీసుకోబడింది. అంతే కానీ బ్యాంకు యొక్క ఖాతాదారులు జరుపుతున్న లావాదేవీలు, ఒప్పందాలపై ఈ చర్య ఎటువంటి ప్రభావము చూపదు. అపరాధ రుసుము విధించినప్పటికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ సదరు బ్యాంక్ పైన మరేదైనా చర్య తీసుకొనే అధికారం కలిగి మంటుంది.

(యోగేష్ దయాళ్)
ముఖ్య నిర్వహణ అధికారి

పత్రికా విడుదల: 2024-2025/182